ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
శుక్రవారం 4 ఏప్రిల్ 2025



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

అబ్దుల్ వాజిద్, ఎంపీడీవో, వీర్నపల్లి



ఆంధ్రజ్యోతి : మండలంలో తాగునీటి సమస్య రాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంపీడీవో : అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే జీపీ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నాం. కాలనీల్లో బోరుబావులకు మరమ్మతులు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి : గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపడుతున్నారా?

ఎంపీడీవో : ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శుల ద్వారా పారిశుధ్య పనుల వివరాలను తెలుసుకుంటున్నాం. మురికి కాలువలను శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం. రోడ్లపైన చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఎల్ఆర్ఎస్, ఇంటి పన్నులను వసూలు చేస్తున్నారా?

ఎంపీడీవో : ప్లాట్లు, బిల్డింగ్ రెగ్యులరైజేషన్ కోసం ప్రజలు ఎల్ఆర్ఎస్ వందశాతం కట్టించేలా పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు చెల్లించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా పన్నులను వసూలు చేస్తున్నాం.

- వీర్నపల్లి (ఆంధ్రజ్యోతి)

యోగా శిక్షకులతో సమావేశం

ముస్తాబాద్, (గంభీరావుపేట) ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : యోగాను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఆయూష్ ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ శశిప్రభ పేర్కొన్నారు. ముస్తాబాద్‌లోని ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల ఆయూష్ ఆరోగ్య మందిరంలో గురువారం జిల్లాలోని అన్ని మండలాల ఆయూష్ ఆరోగ్య మందిర్ డిస్పెన్సరీల యెగ శిక్షకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యోగాపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం తరుపతి, జిల్లాలోని 8మండలాల డిస్పెన్సరిల్లోని యోగా శిక్షకులు పాల్గొన్నారు.

స్పందన అంతంత మాత్రమే..

- ఎల్ఆర్ఎస్‌కు మరో అవకాశం
- 42,942 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు
- 37,071 దరఖాస్తుదారులకు ఫీజు చెల్లించుకునే విధంగా సమాచారం
- జిల్లాలో 7,735 దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ చెల్లింపు
- వచ్చిన ఆదాయం రూ.17.33 కోట్లు
- ఈ నెల 30 వరకు 25 శాతం రాయితీతో గడువు పొడిగింపు



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూములను క్రమబద్ధీకరించేందుకు చేపట్టిన లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుదారులు ఫీజు చెల్లించుకునేందుకు 25శాతం రాయితీ కల్పించినా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంతంత మాత్రంగానే స్పందన వచ్చింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో అధికారుల మధ్య సమన్వయలోపం, దరఖాస్తుదారులను ప్రోత్సహించకపోవడంతో ముందుకు రావడం లేదని తెలుస్తోంది. మార్చి 31 వరకు ఇచ్చిన రాయితీ గడువు ముగిసినా ఎల్ఆర్ఎస్ అట్టర్ ఫ్లాప్‌గానే కొనసాగింది. దీంతో ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. ఈనెలలోనైనా అధికారులు దరఖాస్తుదారులను ప్రోత్సహించి ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేసి ఇటు ప్రజల సమస్యలను తీర్చడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం ఎంత మేరకు చేకూరుస్తారనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్ఆర్ఎస్ కింద 42,942 దరఖాస్తులు వచ్చాయి. గత నెలలో 37,071 మంది దరఖాస్తుదారులకు ఫీజు చెల్లించే విధంగా సమాచారం అందించారు. 4,896 దరఖాస్తులను తిరస్కరించారు. మార్చి 31 వరకు రూ.17.33 కోట్లు ఆదాయం ఎల్ఆర్ఎస్ ద్వారా సమకూరింది. దాదాపు 30వేల దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ చెల్లించలేదు. పొడిగించినా ఎల్ఆర్ఎస్ గడువును దరఖాస్తుదారులు ఉపయోగించుకునే పరిస్థితులు కూడా కనిపించడం లేదు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి 25 శాతం రాయితీ ప్రకటించినా దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవడానికి ముందుకు రాకపోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో భూముల ధరలు ఆశాజనకంగా లేకపోవడం, అమ్మకాలు లేకపోవడం, భూ సంబంధ వివాదాలు కేసులపై ప్రభుత్వం నుంచి ఇంకా స్పష్టత లేకపోవడం వంటి కారణాలతోనే దరఖాస్తుదారులు ముందుకు రావడం లేదని భావిస్తున్నారు. మరోవైపు నిషేధిత ఖాతాల్లోకి అనేక ప్లాట్లు వెళ్లాయి. ఆ ప్లాట్ల క్రమబద్ధీకరణ కష్టమేనని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.

● ఐదేండ్లుగా కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్..

అనుమతి లేని ప్లాట్లు, లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్‌లో 25 శాతం రాయితీ నిర్ణయంతో దరఖాస్తుల ప్రక్రియ పూర్తవుతుందని ప్రభుత్వం భావించినా అనుకున్న మేరకు సక్సెస్‌గా ముందుకు వెళ్లడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీలతో పాటు 260 గ్రామపంచాయతీల పరిధిలో ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరణ కోసం 42,942 దరఖాస్తులు వచ్చాయి. 2020 సెప్టెంబరులో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రజలపై మోయలేని భారం మోపిందనే అభిప్రాయంతో ఎవరూ దరఖాస్తులు చేసుకున్నా ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీలు గ్రామపంచాయతీల్లో అక్రమ లే అవుట్‌లు, రిజిస్ట్రేషన్లు లేని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు సెప్టెంబరు 1, 2020న బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. 26 ఆగస్టు 2020లోపు సేల్‌డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్లు చేసిన లే అవుట్‌ల యజమానులు, ప్లాట్ ఓనర్లకు ఎల్ఆర్ఎస్‌కు అవకాశం కల్పించింది. కానీ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎప్పుడో 20 ఏండ్ల క్రితం ఇండ్లు నిర్మించుకొని ఇంటి పన్నులు చెల్లించి క్రయవిక్రయాలు జరిపిన వారు కూడా ఎల్ఆర్ఎస్ చెల్లించే పరిస్థితి నెలకొంది. లేనిపక్షంలో క్రయవిక్రయాలు జరిపే అవకాశం లేని పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయడానికి నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై ప్రకటనలు చేసి సర్వేలు చేయడానికి జిల్లాకు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించారు. గత సంవత్సరం జూలై నెలలో మున్సిపాలిటీ, రెవెన్యూ, నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్...

మిగతా 8లో

ఆకట్టుకున్న సంప్రదాయ వస్త్రధారణ



సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు

సిరిసిల్ల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయ వస్త్రధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. గురువారం సిరిసిల్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా ట్రెడిషనల్ డే నిర్వహించుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. సంప్రదాయాలను భావితరాలకు అందించే దిశగా ట్రెడిషనల్ డేను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో వేద పండితులు రఘురామశర్మ ఆధ్వర్యంలోని పురోహితులు వాసుశర్మ, నరహరిశర్మ, రవీందర్ శర్మ, రాముశర్మ, శ్రీనివాస్‌శర్మ, ఆంజనేయులుశర్మలు అర్చన, బలిహరణం, కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ఎదుర్కోలు వేడుకను జరిపించారు.

ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత పాటించాలి

● జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి



సిరిసిల్లలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శేషాద్రి

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): రాజన్నసిరిసిల్ల వ్యాప్తంగా 191 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ప్రతి కొనుగోలు కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని పాడీ క్లీనర్ ద్వారా శుభ్రంచేసిన ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పని సరిగా ధృవీకరించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ధ్యాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతోపాటు ఏపీఎంలు, సెంటర్ ఇన్‌చార్జిలు, బుక్ కీపర్‌లకు రెండు రోజులు పాటు శిక్షణ తరగతులను నిర్వమించారు. ఈసందర్భంగా మొదటి రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో డీఆర్‌డీవో శేషాద్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నరకంతోపాటుదొడ్డురకం ధ్యాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్‌మిల్లులకు సకాలంలో రవాణాచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏగ్రెడ్ రకానికి రూ 2320, కామన్ గ్రెడ్‌రకానికి రూ 2300 మద్దతు ధరలతోపాటు సన్నరకం ధ్యాన్యానికి రూ.500బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా సజావుగా జరిగే విధంగా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా త్రాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించాలన్నారు. అదనపు డీఆర్‌డీవో శ్రీనివాస్,డీపీఎం సుధారాణి, ఇంచార్జ్ డీపీఎం శ్రీనివాస్, జిల్లా సమాఖ్య వోబీలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి : కలెక్టర్



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచి సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతిమండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండ్ అయిన ఇళ్లు తదితర అంశాలపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన 1023 ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని ఈ నెల 7వ తేదీ వరకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లపూర్తి స్థాయిలో మార్కింగ్ పూర్తికావాలని, బేస్మెంట్ లెవల్‌లో పూర్తి చేసిన వారికి త్వరగా డబ్బులు చెల్లిస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఇందిరమ్మ ఇళ్ల పురోగతి వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఎంపీడీవోలు సహాయం తీసుకుని పనుల గ్రౌండింగ్ చేయాలన్నారు. జిల్లాలో ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్, ముస్తాబాద్ మండలంలోని గూడెం, కొండాపూర్, తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల, గంభీరావుపేట, సిరిసిల్ల అర్బన్ గ్రామాల్లో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూంలు కావాల్సిన వారు జిల్లా వైబ్‌సైట్‌లో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జత చేస్తూ ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. సిరిసిల్ల ఇన్‌చార్జి ఆర్డీవో రాధాబాయి, హౌసింగ్ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

పేదలకు సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం



సన్న బియ్యం అందిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్

బోయినపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ద్వారానే సాధ్యమైందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడూ సన్నబియ్యం పేదలకు పంపిణీ చేయాలని ఆలోచించలేదని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన పాలకులు ఈ రాష్ట్రాన్ని దివాలా తీయించి, ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టివేసారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు తెచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ బియ్యం పోర్టిఫైడ్ అయి ఉంటాయని, ఎనీమియా నియంత్రణతో పాటు బలహీనంగా ఉన్న మహిళలు, చిన్నపిల్లలకు ఇది బాగా ఉపయో గపడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించే మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వసంత లక్ష్మీ, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వినోద్‌రెడ్డి ఉన్నారు.

● బోయినిపల్లి మండల కేంద్రంలో టేకు శంకరయ్య - పద్మ దంపతులకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం ఉదయం దగ్ధం కాగా, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరామర్శించారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలను అందజేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇచ్చారు.

పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అధికారులు

సిరిసిల్ల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లావ్యాప్తంగా తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచుకున్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా అధికారులు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి రాజమనోహర్, బీసీ నాయకులు, గొల్ల, కురుమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్



మెమెంటో అందిస్తున్న న్యాయ సేవా సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్

వేములవాడ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. వేములవాడ పట్టణంలో ఐఎంఏ ఆర్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతున్న సందర్భంగా ప్రపంచ ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని ఐఎంఏ సహకారంతో గురువారం ఉదయం న్యాయ అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రికెట్ మ్యాచ్‌ను రాధిక జైస్వాల్ తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో వివిధ రకాల వృత్తుల్లో కొనసాగుతున్న వారి మధ్య క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అనంతరం టోర్నమెంట్‌కు సంబంధించిన ట్రోఫీని ఆమె ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన మెడికో మార్వెల్స్, లయన్స్ లెజెండ్స్ జట్ల సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యుడు బొజ్జ నరేష్, జిల్లా లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్, పట్టణ సీఐ వీరప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగ మల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, కార్యదర్శి డాక్టర్ అభినయ్, డాక్టర్ ఆనంద్‌రెడ్డి, ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షు రాలు డాక్టర్ పద్మలత, వైద్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను కలిసిన ప్రభుత్వ విప్



సోనియాగాంధీతో ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు

వేములవాడ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీ పర్యటనలో ఉన్న వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడంతో పాటు, బీసీల రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేసే విధంగా చట్టం చేయాలని కోరుతూ ఢిల్లీలో చేపట్టిన బీసీల పోరుగర్జన కార్యక్రమంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్ గురువారం సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలిశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఉన్నారు.

నాంపల్లిలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 03 (ఆంధ్రజ్యోతి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామంలోని 5,6వ వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం పాదయాత్ర నిర్వహించారు. జై భీమ్ జై బాపు జై సమిధన్ పాదయాత్రను జిల్లా ఇంచార్జ్ అవేజ్, వేములవాడ ఇంచార్జ్ చంద్రకళలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపి, బీఆర్ఎస్ రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేసి కుట్రలు చేస్తున్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి 5,6వ వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారి ఆత్మహత్య

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన ఎర్రం కొండయ్య(57) అనే కూరగాయల వ్యాపారి సాయిబాబా దేవాలయం ఎదురుగా ఉన్న చెట్లపొదల్లో గురువారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం తన భార్య పుష్పలత ఇంట్లోనుంచి ఆసుపత్రికి వెళ్లగానే కొండయ్య బయటకు వెళ్లి తిరిగిరాలేదు. సాయిబాబా దేవాలయం ఎదురుగా చెట్టుకు కొండయ్య ఉరివేసుకొని ఉండడాన్ని గురువారం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. కూరగాయలు విక్రయించి కుటుంబాన్ని పోషించిన తన భర్త కొండయ్య అప్పులు కావడంతో మనస్థాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడని భార్య పుష్పలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కె. కృష్ణ తెలిపారు.

గుండెపోటుతో ఉపాధిహామీ కూలీ మృతి

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన దయ్యాల లింగయ్య (70) అనే ఉపాధిహామీ కూలీ గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం లింగయ్య ఉదయం ఉపాధిహామీ పనులు చేస్తూ గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో శశికళ, ఏపీవో చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీవో తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):పట్టణంలోని మారుతినగర్‌లో ఒడ్డెబోయిన రాజ్‌కుమార్(40) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. సబ్‌స్టేషన్‌లో పని చేస్తున్న రాజ్‌కుమార్‌కు భార్య స్వాతితో వివాదాలు చోటు చేసుకున్నాయి. బుధవారం గొడవజరగడంతో తీవ్ర మనస్తాపానికి గురై అర్ధరాత్రి అనంతరం ఇంట్లో ఉరి వేసుకొన్నస్థితిలో మృతి చెందాడు. గురువారం ఉదయం రాజ్‌కుమార్ భార్య స్వాతి చింతలపల్లి, సంగెం మండలం వరంగల్ జిల్లాలో ఉంటున్న అత్త సాంబలక్ష్మికి సమాచారం ఇచ్చింది. పెద్దపల్లికి చేరుకొన్న రాజ్‌కుమార్ తల్లిసాంబలక్ష్మి మృతదేహాన్ని పరిశీలించగా తల వెనుక, కాలి వేలుకు గాయమై ఉండడాన్ని గమనించింది. సాంబలక్ష్మి ఫిర్యాదు మేరక కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై లక్ష్మన్‌రావు తెలిపారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు.

విద్యుత్‌వైరు తాకి రైతు మృతి

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన దేవి చంద్రయ్య (59) అనే రైతు తన పొలంలో తెగిపడ్డ విద్యుత్ వైరు తాకడంతో విద్యుదాఘాతంతో మృతిచెందాడు. జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రయ్య వ్యవసాయ పనుల్లో భాగంగా తన వ్యవసాయ పొలం వద్దకు నడుచుకుంటూ వెళ్లాడు. ఈ క్రమంలో పొలంలో అప్పటికే తెగిపడి ఉన్న ఎల్‌టీ కరెంట్ వైరును గమనించకుండా, పొలం ఒడ్డు పైనుంచి నడుస్తుండగా విద్యుదాఘాతంతో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎల్ఎల్‌బీ ఐదో సెమిస్టర్ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వ విద్యాలయం పరిధిలో జనవరి 2025లో నిర్వహించిన ఎల్ఎల్‌బీ ఐదో సెమిస్టర్ ఫలితాలను గురువారం యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

లహరి బస్సుతో.. లగ్జరీ ప్రయాణం



- సౌకర్యవంతమైన సీటింగ్
- కరీంనగర్ నుంచి బెంగళూరుకు రెండు సర్వీసులు
- ఇతర ప్రాంతాలకు కేటాయించాలని విజ్ఞప్తులు

భగత్‌నగర్, ఏప్రిల్ 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న లహరి బస్సులతో ప్రయాణికులు లగ్జరీ ప్రయాణం చేస్తున్నారు. కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా 11 డిపోలు ఉండగా కరీంనగర్-1, గోదావరిఖని డిపోల్లో లహరి బస్సుల ఉన్నాయి. ఈ డిపోల నుంచి ప్రతీ రోజు ఒక్కో బస్సు సర్వీసును బెంగళూరుకు నడిపిస్తు న్నారు. గోదావరిఖని నుంచి సాయంత్రం 7 గంటలకు, కరీంనగర్ నుంచి ప్రతీ రోజు సాయంత్రం 5.30 గంటలకు లహరి బస్సులు బెంగళూరుకు బయల్దేరుతాయి. దూర ప్రాంతాలకు వెళ్లడానికి అనువుగా ఉండడం, సౌకర్యవంతమైన సీటింగ్, బెర్తింగ్ ఉండడంతో బెంగళూరు వెళ్లే ప్రయాణికులు లహరి బస్సులపై ఆసక్తి కనబరుస్తున్నారు.

మరిన్ని లహరి బస్సులు నడిపించాలి

దూర ప్రాంతాలకు మరిన్ని లహరి బస్సులను నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రస్తుతం రీజియన్ వ్యాప్తంగా రెండు మాత్రమే గోదావరిఖని, కరీంనగర్ నుంచి బెంగళూరుకు, బెంగళూరు నుంచి కరీంనగర్‌కు, గోదావరిఖనికి నడిపిస్తున్నారు. గతంలో ఉన్న మూడు ట్రిప్పుల్లో ఒకటి రద్దు చేశారు. చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, ముంబాయి. తిరుపతి వంటి దూర ప్రాంతాలకు కూడా లహరి బస్సులను నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు.


బస్సు లోపల బెర్త్‌లు


బస్సు లోపలి భాగం

స్లీపర్, సీటింగ్ సౌకర్యం

లహరి బస్సుల్లో స్లీపర్‌తోపాటు, సీటింగ్ సౌకర్యవంతంగా ఉంటాయి. దీంతో తమ ఇష్టానికి అనుగుణంగా బుకింగ్ చేసుకొంటూ ప్రయాణం చేస్తున్నారు. బస్సుల్లో స్లీపర్ బెర్త్‌లు 20, సీట్లు 22 ఉన్నాయి. ఆన్‌లైన్ రిజర్వేషన్‌తోపాటు, బస్సుల్లో సైతం టికెట్లు అందిస్తున్నారు.

డైనమిక్ ఫేర్ సిస్టం

లహరి బస్సుల్లో డైనమిక్ ఫేర్ సిస్టం అమలులో ఉండడంతో సీజన్, అన్ సీజన్‌ను బట్టి రవాణా చార్జీలు మారుతుంటాయి. బెర్తులు, సీట్లకు వేర్వేరుగా రేట్లు. బెంగళూరుకు సీటింగ్‌కు టికెట్ ధర సరాసరి రూ.1400, బెర్తుకు 2 వేల రూపాయల వరకు ఉన్నాయి.

అధిక సంఖ్యలో ప్రైవేటు బస్సులు

బెంగళూరుకు ప్రైవేట్ ఆపరేటర్లు అధిక సంఖ్యలో బస్సులు నడిపిస్తుండడం ఆర్టీసీకి ఇబ్బందిగా మారింది. మంచిర్యాల, కరీంనగర్ నుంచి ఆరెంజ్, మార్నింగ్ స్టార్, మైత్రి, ఐరా వంటి ప్రైవేట్ ఆపరేటర్లు బెంగళూరుకు బస్సులు నడిపిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌ల వద్ద స్టాప్‌లు ఏర్పాటు చేసుకుంటూ సంస్థ ఆదాయానికి గండి కొడుతున్నారు.

దాడికి పాల్పడిన తండ్రీకొడుకులపై కేసు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): చికెన్ సెంటర్‌లోని ప్రవేశించి దాడికి పాల్పడిన రాచర్లగొల్లపల్లిలోని తండ్రీకొడుకులు మహ్మద్ మహబూబ్, అల్తార్‌లపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమాకాంత్ గురువారం తెలిపారు. గ్రామంలోని మహ్మద్ సమ్మద్ చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ నెల 2న సమ్మద్ అదే గ్రామంలోని ల్యాగల శ్రీనివాస్‌తో సెల్‌ఫోనులో మాట్లాడుతున్న క్రమంలో పక్కనే ఉన్న చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న మహ్మద్ మహబూబ్, అతని కొడుకు అల్తార్ వచ్చి తమ గురించే మాట్లాడుతున్నాంటూ అనవసరంగా కల్పించుకున్నారని చెప్పారు. చికెన్ సెంటర్‌లోకి ప్రవేశించి తండ్రీకొడుకులు దాడి చేశారని పేర్కొన్నారు. అక్కడే ఉన్న సమ్మద్ సోదరుడు వసీం అడ్డుకునే ప్రయత్నం చేయగా అతనిని చితకబాదారని తెలిపారు. బాధితుడు సమ్మద్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రమాకాంత్ వివరించారు.

బోల్తాపడిన లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

కోల్‌సిటీ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని జీఎంఆఫీస్ కార్నర్‌వద్ద రాజీవ్ రహదారిపై గురువారం లారీబోల్తా పడిం ది. దీంతో వెనుకనుంచి వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులారీని ఢీకొట్టింది. మంచి ర్యాల నుంచి బెంగుళూరుకు వెళుతున్న ట్రావెల్‌బస్సు లారీని ఢీకొట్టింది. ఈఘటన లో బస్సులోఉన్న పలువురు ప్రయాణీకు లకు స్వల్పగాయాలయ్యాయి. రెండు రోజుల క్రితం ఇదేస్థలంలో బూడిద ట్యాంకర్ బోల్తా పడగా ఇప్పుడు లారీ బోల్తా పడింది.


జీఎం కార్నర్ వద్ద బోల్తా పడిన లారీ

రుణాలు ఇప్పిస్తామని డబ్బులు స్వాహా

వేములవాడ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంస్థల నుంచి రుణాలు ఇప్పిస్తామని నమ్మించి చిరు వ్యాపారుల వద్ద 40వేల రూపాయల వరకు కాజేసిన ఘటన వేములవాడలో వెలుగుచూసింది. ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ తదితర సంస్థల నుంచి రాజీవ్‌వికాసం పథకాలకింద3లక్షల రూపాయల వరకు రుణాలు ఇప్పిస్తా మంటూ వేములవాడ పట్టణంలోని కోనాయపల్లి రహదారిలోని బుడగజంగాల కుటుంబాలకు చెందిన మహిళలు, యువకులు, చిరు వ్యాపారులను సిద్దిపేటజిల్లా చిన్నకోడూరు మండలం గోనెపల్లి గ్రామానికిచెందిన అనిల్ అనే వ్యక్తి నమ్మించాడు. 3లక్షల వరకు రుణం మంజూరైతే ఇందులో కేవలం రెండులక్షలు చెల్లిస్తే సరిపోతుందని, మిగతా లక్ష రూపాయలు సబ్సిడీకింద వస్తుందని చెప్పాడని బాధితులు తెలిపారు. ఇందులో ముందుగా బీమా సొమ్ముకింద 3,260 రూపాయలను చెల్లించాల్సి ఉంటుందని చెప్పడంతో 12మంది 39వేల ఒక వంద ఇరవై రూపాయలను అనిల్ ఫోన్ నంబర్‌కి ఫోన్‌పే చేసినట్లు తెలిపారు. మూడురోజులలో లోన్ అప్రూవల్ అవుతుందని చెప్పినప్పటికీ రోజులు గడుస్తున్నా ఎలాంటి సమాచారం రాకపోవడంతో మోసపోయామని గ్రహించి వేములవాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈవ్యవహారంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణసీఐ వీరప్రసాద్ తెలిపారు. ప్రభుత్వపథకాలను ఆసరాగా చేసుకుని నేరగాళ్లు ఇలాంటివి చేస్తారని ప్రజలు గుర్తించి అప్రమత్తంగా ఉండాలన్నారు.

బీసీ గురుకులాల్లో బ్యాక్‌లాగ్ సీట్ల దరఖాస్తులకు

గడువు పెంపు

తిమ్మాపూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): బీసీ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9వ తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్ అప్లికేషన్‌లు సమర్పించేందుకు గడువును ఈనెల 6వ తేది వరకు ప్రభుత్వం పొడగించినట్లు ఉమ్మడి కరీంనగర్‌జిల్లా ఆర్‌సీవో ఎం అంజలికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులాల్లో మొత్తం బ్యాక్ లాగ్ సీట్లు 6832 ఉన్నాయని, ఈ సీట్ల భర్తీకోసం ఈనెల 20న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మెరిట్ ఆధారంగా ఈ సీట్లను కేటాయించనున్నట్లు, ఆసక్తి, అర్హులైన విద్యార్థులు ఈనెల 6లోగా సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బైక్‌పై నుంచి పడి మహిళకు గాయాలు

శంకరపట్నం, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం ముత్తారం గ్రామశివారులో బైక్ అదుపుతప్పి కింద పడడంతో ఓ మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలప్రకారం.. కరీంనగర్ జిల్లా దుర్శేడ్‌గ్రామానికి చెందిన గాజుల చంద్రకళ తన కుమారుడు విక్రమ్‌తోకలిసి శంకరపట్నం మండలం ముత్తారంలో తన వియ్యపురాలు దహనసంస్కారాలకు వచ్చారు. కార్యక్రమంముగించుకొని తిరిగి వెళ్తుండగా, ముత్తారంశివారులో బైక్‌అదుపు తప్పడంతో చంద్రకళ బైక్‌మీద నుంచి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో చంద్రకళ కాళ్లకు, చేతులకు, ముఖానికి గాయాలయ్యాయి. స్థానికులు 108లో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చేతులు మారిన విదేశీ బంగారం?

- రాణాకు చేరిన పంచాయితీ

వేములవాడ, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్ దేశం నుంచి తీసుకొచ్చిన బంగారం ఒకరికి బదులు మరొకరి వద్దకు చేరిన వ్యవహారం వివాదాస్పదంగా మారింది. తమకు రావలసిన బంగారాన్ని తప్పుడు సమాచారంతో మరోవ్యక్తి స్వాహా చేశాడంటూ బాధితులు పోలీసులను ఆశ్రయించగా ఈ వ్యవహారంపై వేములవాడ పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ కథనం ప్రకారం.. గల్ఫ్‌లో ఉంటున్న మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి స్వదేశం వస్తున్న చందుర్తి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో బంగారం పంపించాడు. అతడు స్వదేశం చేరుకున్న అనంతరం ఆ బంగారం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులకు కాకుండా వేములవాడ ప్రాంతానికి చెందిన మరోవ్యక్తికి అప్పగించాడు. బంగారం పంపించిన వ్యక్తి దీనిపై ఆరా తీయగా ఆ బంగారం మరో వ్యక్తికి చేరినట్లు తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై కేసునమోదు చేసిన వేములవాడ పట్టణ పోలీసులు విచారణ చేపట్టారు. గల్ఫ్ నుంచి బంగారం తీసుకువచ్చిన చందుర్తి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

ఈ వ్యవహారంపై వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్‌ను వివరణ కోరగా బంగారం మాయమైన ఘటనపై ఫిర్యాదు అందిన మాట వాస్తవమేనని, దర్యాప్తు చేపట్టామని తెలిపారు. కస్టమ్స్ అధికారుల కన్నుగప్పి విదేశాల నుంచి బంగారం స్మగ్లింగ్ చేస్తున్న సంఘటనలు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తరచూ వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పక్కదారి పట్టిన బంగారం అధికారికంగా తీసుకువచ్చారా లేక అక్రమ మార్గంలో తరలించారా అనేకోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామశివారులో పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ గురువారం తెలిపారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి రాచర్లతిమ్మాపూర్ గ్రామానికి చెందిన వాహన యజమాని, డ్రైవర్ కట్ల తిరుపతిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. ఏఎస్ఐ నారాయణ ఆధ్వర్యంలోని పోలీసులు రాచర్లతిమ్మాపూర్ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించినట్లు తెలిపారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని స్వాధీనపర్చుకుని తిరుపతిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

గుడుంబా బట్టీలు ధ్వంసం


మాల్లారెడ్డిపల్లిలో గుడుంబా తయారీ సామగ్రితో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

వీణవంక, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్లారెడ్డిపల్లి గ్రామంలో నాటుసారా కాస్తున్నారన్నా సమాచారంతో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉదయన్నే గుడుంబాబట్టిలపై దాడులుచేసి 200 లీటర్ల బెల్లంపానకం, 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐనాగేశ్వర్‌రావు పక్కాసమాచారంతో దాడులు నిర్వహించగా లోకిని పోచయ్యవద్ద 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని తయారీసామగ్రిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. పోచయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. పలు ఇతర గ్రామాల్లోనూ తనిఖీలు నిర్వహించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ హెడ్‌కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కాసింబి, కుమార్, కమలాకర్, సంతోష్ సాయి తదితరులున్నారు.

ఎదులాపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఎదులాపూర్ గ్రామంలో గుడుంబా బట్టీలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో గురువారం ఎక్సైజ్ పోలీసులు గుడుంబా బట్టీలపై దాడులు నిర్వహించారు. గుడుంబా నిర్వాహకులు పారిపోగా సుమారు 200లీటర్ల గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్సైలు రాజు, చిరంజీవిలు తెలిపారు. పెగడపల్లి గ్రామంలో సంపంగి శారద గుడుంబా అమ్ముతుండగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లుతెలిపారు.కార్యక్రమంలోఎక్సైజ్ పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఏసీపీ విచారణ


కాచాపూర్‌లో విచారణ చేస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

శంకరపట్నం, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాచాపూర్‌లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీకేసుపై గురువారం హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నిరోజులక్రితం కాచాపూర్‌గ్రామానికి చెందిన బామండ్లపల్లి సదయ్యను అదేగ్రామానికి చెందిన ఇనుకొండ మల్లారెడ్డి, అతని భార్య శ్రీలత భూతగాదాల్లో కులంపేరుతో దూషించారు.ఈ విషయంపై సదయ్య కేశవపట్నం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేశారు. ఫిర్యాదుమేరకు ఏసీపీ శ్రీనివాస్‌జీ, హుజూరాబాద్ రూరల్‌సీఐ పులి వెంకట్, ఎస్ఐ కొత్తపల్లిరవి సాక్షులను విచారించి వివరాలునమోదు చేసుకున్నారు.

గొడ్డలితో దాడి చేసిన వ్యక్తి రిమాండ్

ముత్తారం, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల స్వామిపై అదే గ్రామానికి చెందిన తీర్థాల కొమురయ్య గొడ్డలితో దాడికి పాల్పడగా అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు. ఖమ్మంపలిలోని ఓ ప్లాటు విషయంలో బాధితుడు తీర్థాల స్వామికి నిందితుడు తీర్థాల కొమురయ్యకు వివాదాలు ఉన్నాయి. ఉద్దేశపూర్వకంగా వెంటతెచ్చుకున్న గొడ్డలితో హత్యాయత్నానికి పాల్పడినట్లు పైప్‌తో కొట్టినట్లు బాధితుడు ఫిర్యాదు చేయగా కేసుదర్యాప్తు చేసి నిందితుడిని గురువారం కోర్టులో హాజరు పరచినట్లు ఎస్సై తెలిపారు.

ధాన్యం కుప్పకు నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

సారంగాపూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కుప్పకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పటించారు. బట్టపల్లి గ్రామానికి చెందిన అర్రె ప్రకాష్ అనే రైతు ఐదురోజుల క్రితం వరిపంటను కోసి ధాన్యాన్ని తన పొలంలో ఆరబెట్టారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తనపొలంలో నిప్పంటిచారు. దీంతో పొలంలో ఉన్న వరి గడ్డికి అంటుకుని పొలంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగుతూ ధాన్యం కుప్పకు నిప్పంటుకుంది. అదేసమయంలో వస్తున్న రైతు కుమారుడు తన పొలంలో మంటలను గమనించి తన మిత్రుని సహాయంతో మంటలను ఆర్పివేశారు. అప్పటికే ధాన్యం కుప్ప చుట్టు నిప్పంటుకుని మూడు క్వింటాళ్ల ధాన్యం కాలిపోయింది. అధికారులు పరిశీలించి తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు అర్రె ప్రకాష్ కోరారు.


గాలిపెల్లిలో అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్

వినియోగంలోకి వచ్చేదెన్నడు?

- విద్యుత్ సబ్‌స్టేషన్‌కు నిధులు మంజూరై రెండేళ్లు..
- పూర్తికాని పనులు.. ఇబ్బంది పడుతున్న ప్రజలు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరై సంవత్సరాలు గడిచినా పనులు పూర్తికావడం లేదు. దీంతో విద్యుత్ వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో 133కేవీ సబ్‌స్టేషన్ ఉండగా, దాని పరిధిలో ఇల్లంతకుంట, సోమారంపేట, కందికట్కూర్, రహీంఖాన్‌పేట, పెద్ద లింగాపూర్ గ్రామాల్లో 33 కేవీ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. అయినా మరికొన్ని గ్రామాలకు లోవోల్టేజీ సమస్యలు ఉన్నాయని రైతులు పలుసార్లు విన్నవించారు. గాలిపెల్లి గ్రామంలో 33 కేవీసబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే జవారిపేట, తాళ్లపెల్లి, పత్తికుంటపల్లె, గాలిపెల్లి, నర్సక్కపేట గ్రామాల విద్యుత్ వినియోగదారులకు ఉపయోగం ఉంటుంది. ఈ ఐదు గ్రామాల్లో దాదాపు 4వేల వ్యవసాయ, గృహ వినియోగదారుల విద్యుత్ మీటర్లతో పాటు 11 ఇండస్ట్రియల్ కనెక్షన్లు ఉంటాయి. వినియోగదారుల విన్నపాల మేరకు రెండు సంవత్సరాల క్రితం రూ.2కోట్లతో సబ్‌స్టేషన్‌తో పాటు విద్యుత్‌లైన్ల నిర్మాణం కోసం ఎన్‌పీడీసీఎల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం స్థలసమస్య ఏర్పడింది. అనేక అవాంతరాల మధ్య ఇరిగేషన్ భూమిని అప్పగించారు. భూమిపూజ చేసే సమయానికి ఎన్నికల కోడ్ రావడంతో అధికారులే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. తొలుత పనులు వేగవంతంగా పూర్తి అయినా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ రాకపోవడంతో వినియోగంలోకి రాలేదు. ప్రజాప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు స్పందించి 33కేవీ సబ్‌స్టేషన్‌ను వినియోగంలోకి తేవాలని రైతులు, విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

సబ్‌స్టేషన్‌ను వినియోగంలోకి తేవాలి..

న్యాత బాలయ్య, రైతు జవారిపేట



గాలిపెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ను వినియోగంలోకి తేస్తే సమస్యలు తీరుతాయి. ఇల్లంతకుంట సబ్‌స్టేషన్ నుంచి 25కిలోమీటర్ల విద్యుత్ లైన్ ఉండటం వల్ల తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోంది. వ్యవసాయ బావులకు లోవోల్టేజీ వస్తుండటంతో విద్యుత్ మోటార్లు తరచూ కాలిపోతున్నాయి. గృహాలకు అప్పుడప్పుడు రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పనులు పూర్తిచేసి సబ్‌స్టేషన్‌ను వినియోగంలోకి తీసుకరావాలి.

త్వరలో పనులు పూర్తిచేస్తాం

మల్లుగారి రవీందర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ ఇల్లంతకుంట



గాలిపెల్లి గ్రామంలోని 33కేవీ సబ్‌స్టేషన్ పనులు త్వరలో పూర్తిచేసి మెరుగైన విద్యుత్‌ను అందిస్తాం. స్థలసేకరణలో కొంత ఆలస్యం జరిగింది. సబ్‌స్టేషన్ పనులు పూర్తి అయినప్పటికీ పీటీఆర్ రాకపోవడంతో కొంత ఆలస్యం జరిగింది. గాలిపెల్లి సబ్‌స్టేషన్ వినియోగంలోకి వస్తే సరఫరాలో అంతరాయం, లోవోల్టేజీ సమస్య తొలగిపోతుంది. ఇప్పటికే విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాం. మెరుగైన సేవలు అందించడానికి కృషిచేస్తా.

రెస్టారెంట్లో అగ్ని ప్రమాదం

- రూ 30 లక్షల ఆస్తి నష్టం

జ్యోతినగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీపీసీ టీటీఎస్ గేట్ ప్రధాన రహదారిలో ఉన్న ఖుషి రెస్టారెంట్లో గురువారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెస్టారెంట్లో మంటలు చెలరేగాయి. రెస్టారెంట్ నుంచి పొగ రావడం చూసిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అగ్నిమాపక స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ సంఘటనా స్థలానికి వెళ్లి విచారించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. రెస్టారెంట్లోని ఫర్నిచర్, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. సుమారు రూ.30 లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తున్నది. మంటలను త్వరగా అదుపులోకి తేవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రెస్టారెంట్ కిందనే బ్యాంకు, పక్కనే మరో కొన్ని దుకాణాలున్నాయి. ఎన్టీపీసీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కలకలం రేపుతున్న కోళ్ల కళేబరాలు

గంభీరావుపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరువాగులో చనిపోయిన కోళ్ల కళేబరాలు కలకలం రేపుతున్నాయి. మృతిచెందిన కోళ్లను సంచుల్లో నింపి మానేరురోడ్డు వంతెనవద్ద వాగులో పడేశారు. చనిపోయిన వందలాది కోళ్లు మానేరు వాగులో ప్రత్యక్షం కావడంతో ప్రజలు భయందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మానేరు జలాశయ ప్రాంతం రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల సరిహద్దులో ఉండటంతో మృతిచెందిన కోళ్లను ఏప్రాంతం వారు పారేశారనేది తెలియడం లేదు.

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్

● 1056 మంది అభ్యర్థులకు 987 మంది హాజరు



ఐయాన్ డిజిటల్ జోన్ పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థుల పత్రాలను పరిశీలిస్తున్న నిర్వాహకులు

తిమ్మాపూర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించే జేఈఈ మెయిన్స్, బీఆర్క్ రెండవ విడత-2025 పరీక్షలు కరీంనగర్‌జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు మొదటిసెషన్, మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 6గంటలవరకు రెండోసెషన్‌లలో పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షలు బుధవారం ప్రారంభం కాగా గురువారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో కలిపి 1,056 మందికి 987మంది పరీక్షకు హాజరు కాగా 69మంది గైర్హాజరయ్యారని సిటీకోఆర్డినేటర్ టి లలితకుమారి తెలిపారు. కొందరు విద్యార్థులు పరీక్ష సమయానికన్నా ఆలస్యంగా రావడంతో అధికారులు లోపలికి అనుమతి ఇవ్వలేదు.

సాగులో మెళకువలతోనే అధిక దిగుబడులు

● జగిత్యాల అదనపు కలెక్టర్ బీఎస్ లత



మాట్లాడుతున్న జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పంటల సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం పొలాసలో ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ లతతో పాటు, విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరిపంటను ఏప్రిల్ మొదటి వారంలోనే కోతకోసే విధంగా రైతులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే నూకశాతం తగ్గించు కోవచ్చన్నారు. డాక్టర్ బలరాం మాట్లాడుతూ గత సంవత్సర పరిశోధన, విస్తరణలను వివరించారు. అనంతరం పది జిల్లాల వ్యవసాయ అధికారులు గత, ప్రస్తుత సంవత్సరం వివిధ పంటల్లో వచ్చిన చీడపీడలు, ఇతర సమస్యలు, వాటి పరిష్కారాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మండల శాస్త్రవేత్తలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వివిధ పంటల ప్రధాన శాస్త్రవేత్తలు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

బీఫార్మసీ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో మార్చి2025లో నిర్వహించిన బీఫార్మసీ 5,6,7,8, సెమిస్టర్ల ఫలితాలను గురువారం యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం

గొల్లపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): గొల్లపల్లి మండలం వెన్నుమట్ల-బొంకూర్ గ్రామాల మధ్య కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు రెండురోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు వేంకటేశ్వరస్వామి డోలోత్సవం, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేకించిన రథంపై స్వామివారి ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి భక్త జనసందోహం మధ్య భక్తులు రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తుల వెంకన్న నామస్మరణలతో, అంజన్న దీక్షాస్వాముల సంకీర్తనలతో ఆలయ పరిసర ప్రదేశాలు మార్మోగాయి. కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు కందుకూరి సత్తయ్య, సురిగినేని కమలాకర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ రాంగోపాల్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.





రాములోరి పెళ్లి.. చూసి వద్దాం రండి

ఇల్లందకుంటలో పూర్తయిన ఏర్పాట్లు

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఇల్లందకుంట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమి, బ్రహోత్సవాలకు అధికారులు ఏర్పా ట్లు పూర్తి చేశారు. శుక్రవారం నుంచి 16 వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఇల్లందకుంట సీతారామాలయ చరిత్ర రామాయణంతో ముడిపడి ఉన్నట్లు పూర్వీకులు చెబుతారు. త్రేతా యుగంలో రాముడు, లక్ష్మణుడు, సీత అరణ్య వాసం చేస్తూ ఇక్కడ సేద తీరారు. ఆ సమయంలో రామ లక్ష్మణుల తండ్రి దశరథ మహారాజు మరణవార్త తెలుస్తుంది. రాముడు అక్కడ ఉన్న ఇల్లంద వృక్షానికి సంబంధించిన పలుకలతో తన తండ్రి శ్రాద్ధకర్మలు జరిపించాడు. అప్పటి నుంచి ఈ గ్రామానికి ఇల్లం దకుంట అని పేరు వచ్చింది. ఈ ఆలయంలోని ఉత్సవమూర్తులకు పుట్టు మచ్చలు ఉంటాయి. రాముడు అరణ్యవాసం చేస్తున్న సమయంలో ఇక్కడ 13రోజులు సేద తీరారు. ఆయన సంచరిం చిన గ్రామాలు లక్ష్మాజిపల్లె, శ్రీరాములపల్లె, సీతంపేట, సిరిసేడు, లక్ష్మన్నపల్లె అని పేరుపడ్డాయి. శుక్రవారం నుంచి 16 వరకు జరిగే ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

భారీగా తరలిరానున్న భక్తులు

ఈ ఉత్సవాలకు సుమారు లక్షకుపైగా భక్తులు హాజరు కానున్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు జమ్మికుంట కాటన్, రా రైస్, పారాబాయిల్డ్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ం నిర్వహించనున్నారు. ఎల్‌ఈడీ స్క్రీన్లు, తాగునీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం నిర్వహించనున్నారు. 108, 104 వాహనాలను సిద్ధంగా ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు



ఆలయ ముఖద్వారం

జరగకుండా ఏసీపీ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్, ఎస్‌ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 40 సీసీ కెమెరాలు అమర్చారు. 300 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొననున్నారు.

భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం

కందుల సుధాకర్, ఆలయ ఈవో, ఇల్లందకుంట



స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ ధర్మా దాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశాము. సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిం చాలి. సీతారాముల కల్యాణంలో పాల్గొన్న దంపతు లు 3,016 రూపాయలు చెల్లించి దేవస్థానంలో రసీదు పొందాలి. సాంప్రదాయ దుస్తులు ధరించి ఉదయం 10గంటల లోపు స్వామివారి కల్యాణ మండపానికి రావాలి.

బ్రహ్మోత్సవాల వివరాలు

శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారు గ్రామ ఆలయం నుంచి బాహ్య మందిర ప్రవేశం చేస్తారు. 5న శనివారం రాత్రి ఏడు గంటలకు విశ్వక్సేనారాధన, రక్షాబంధనం, అంకురార్పణ, అగ్ని పరీక్ష నిర్వహిస్తారు. 6న ఆదివారం ఉదయం 10 గంటలకు ధ్వజారోహణం, ఉదయం 11 గంటలకు ఎదుర్కోళ్లు, మధ్యా హ్నం 12గంటలకు శ్రీసీతారాముల కల్యాణం, రాత్రి 9గంటలకు శేషవాహన సేవ ఉంటుంది.

- 7న సోమవారం ఉదయం 10 గంటలకు పట్టాభిషేక ఉత్సవం, సువర్ణ పుష్పార్చన, సాయంత్రం ఏడు గంటలకు ప్రభుత్వోత్సవం ప్రారంభమ వుతుంది. రాత్రి 9 గంటలకు హంస వాహన సేవ నిర్వహిస్తారు.
- 8న మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వోత్సవం ఉంటుంది. రాత్రి 9 గంటలకు గరుడవాహన సేవ అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.
- 9న బుధవారం సాయంత్రం 6గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 9 గంటలకు హనుమత్ వాహన సేవ నిర్వహిస్తారు.
- 10న గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 9 గంటలకు గజవాహన సేవ ఉంటుంది.
- 11న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వో త్సవం, రాత్రి 9 గంటలకు అశ్వవాహన సేవ నిర్వహిస్తారు.
- 12న శనివారం సాయంత్రం 6 గంటలకు బండ్లు తిరగడం, రాత్రి 9గంటలకు సూర్య రథోత్స వం (చిన్న రథం) ఉంటుంది.
- 13న ఆదివారం రాత్రి 9 గంటలకు స్వామి వారు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) మీదకు వస్తారు.
- 14 సోమవారం సాయంత్రం 4గంటల వరకు భక్తులకు చంద్రరథం పైన స్వామివారి దర్శనం ఇస్తారు. అనంతరం తిరుమాడ వీధుల్లో రథ ఊరేగింపు నిర్వహిస్తారు.. రాత్రి 7గంటలకు మహాపూర్ణాహుతి, మహాకుంభ సంప్రోక్షణ ఉంటుంది.
- 15న మంగళవారం ఉదయం 11 గంటలకు నవకలశ స్నపన "చక్ర తీర్థం" శంబాధర చక్రధా ర సహస్రదార్ చేయించి ఇచ్చిన దాతల పేర్లతో తిరుమంజనం, రాత్రి 9 గంటలకు శ్రీపుష్పయాగం (నాఖబలి) నిర్వహిస్తారు.
- 16న బుధవారం రాత్రి 9గంటలకు సప్తవర్ణాలు, ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

కార్మికులకు కూలీ పెంచాలి

● సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ డిమాండ్

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలో రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయించే చీరలతో పాటు పాలిస్టర్ వస్త్రాలకు కూలీ పెంచాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లాఅధ్యక్షుడు కోడం రమణ డిమాండ్‌చేశారు. సిరిసిల్లలో మర మగ్గాలతోపాటు అనుబంధరంగాల కార్మికు కూలీనిర్ణయించి, సమస్యలను పరిష్కరించాలంటూ సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ అధ్వర్యంలో సిరిసిల్లలో మూడురోజులుగా నిరవధికసమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం సిరిసిల్లలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతారనే అనుమానంతో గురువారం తెల్లవారుజామున సిరిసిల్ల పోలీసులు సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మర మగ్గాల అనుబంధ రంగాలకు చెందిన కార్మికులు పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చి నాయకులకు సంఘీభావం ప్రకటించారు. గురువారం కార్మిక సంఘాలకు చెందిన జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, అన్నల్‌దాస్ గణేష్, వార్పిన్ వర్కర్స్ యూనియన్



సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

అధ్యక్షుడు సిరిమల్లె సత్యం, వైపని యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఒగ్గు గణేష్, నాయకులు నక్కదేవదాస్, గుండు రమేష్, సబ్బని చంద్రకాంత్, బెజుగం సురేష్, ఎలిగేటి శ్రీనివాస్, ఎక్కలిదేవి జగదీష్, ఉడుత రవి, మచ్చ వేణు, బొట్ల వెంకటేశం పాల్గొన్నారు.

ఆయుర్వేద మందుల కంపెనీ యజమానికి జరిమానా

జగిత్యాల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఓ ఆయుర్వేద కంపెనీ యాజమాన్యానికి 15 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషినల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జితేందర్ గురువారం తీర్పు వెలువరించినట్టు జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. 2024 మే నెలలో జగిత్యాల జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ చేసిన తనిఖీలో భాగంగా స్టోన్ లాకసిరప్ అనే ఆయుర్వేద మందు లేబుల్‌పై తప్పుదోవ పట్టించే ఆరోగ్యవాదనలు ఉన్నట్లు గుర్తించారన్నారు. హర్యాన రాష్ట్రానికి చెందిన లెవీట్ హెల్త్‌కేర్ కంపెనీపై డ్రగ్ మరియు రెమెడీస్ చట్టం 1954 ప్రకారం కేసు నమోదు చేసుకొని కోర్టులో చార్జీషీట్ వేశారు. ఈ కేసులో వాదనలు విన్న మేజిస్ట్రేట్ జితేందర్ కంపెనీ యజమాన్యానికి 15వేల రూపాయల జరిమానా లేదా నెలరోజుల జైలు శిక్ష విధించినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

నృసింహుడి సన్నిధిలో విద్యారణ్య భారతి స్వామి

ధర్మపురి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనృసింహస్వామి దేవాలయాన్ని అనంతపూర్ విరూపాక్ష మఠం దత్తాత్రేయ మహా సంస్థానానికి చెందిన విద్యారణ్య భారతి స్వామీ గురువారం సందర్శించారు. ఆలయం వద్ద వారికి అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందించి ఘనంగా సత్కరించారు.

స్వామీజీ వెంట ధర్మకర్తలు బాదినేని వెంకటేష్, స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయికుమార్, ఆలయ ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్యఅర్చకులు సీహెచ్ రమణయ్య, నంబి నరసింహమూర్తి, చక్రపాణి వామనాచార్య, చక్రపాణి కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



నృసింహుని సన్నిధిలో ధ్వజ స్తంభం వద్ద పూజలు నిర్వహిస్తున్న స్వామీజీ

ఎండలోనే ఎదురుచూపులు

బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల ఇబ్బందులు



రాచర్లగొల్లపల్లిలో ప్రధాన రహదారిపై వేచి చూస్తున్న ప్రయాణికులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి):మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ గ్రామాల్లో బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు ఎండలోనే నిలబడి అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు ఆర్టీసీ బస్సు కోసం వేచి చూస్తున్నారు. ఎండనక, వాననక కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

నీడ కరవు.. సౌకర్యాలు లేవు..

మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ గ్రామాలు కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు అవసరా ల నిమిత్తం సిరిసిల్ల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, హైదరాబాద్ తదితర పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే వెళుతుంటారు. బస్‌షెల్టర్లు లేకపోవడం వల్ల రోడ్డుకు ఓ వైపు రాచర్లగొల్లపల్లి, మరోవైపు రాచర్లబొప్పాపూర్ ప్రజలు ఆర్టీసీ బస్సుల కోసం నిలబడుతున్నారు. రాచర్లగొల్లపల్లిలో గతంలో ఉన్న బస్‌షెల్టర్‌ను గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు కూల్చివేశారు.

అదేస్థలంలో రెండంతస్తుల భవనం నిర్మించి వెనుక వైపు సామూహిక మూత్రశాలలను ఏర్పాటు చేశారు. కింద ఉన్న గదులను అద్దెకు ఇచ్చారు. ప్రయాణికుల కోసం బస్ షెల్టరును తిరిగి నిర్మించలేదు. దాంతో ప్రయాణికులకు నీడ లేకుండాపోయింది. రహదారిపైనే నిలబడడం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. కనీసం తాగేందుకు నీటి సౌకర్యం లేదని పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో రోడ్డుపై నిలబడడంతో కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు తాత్కాలికంగా చలువ పరదాలను ఏర్పాటు చేయడంతో పాటు బస్ షెల్టర్లను నిర్మించి తమ ఇబ్బందులను తీర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎండలోనే నిలబడుతున్నాం..

సమీద్, రాచర్లబొప్పాపూర్



మా ఊరు నుంచి ఆర్టీసీ బస్సులో వెళ్లాలంటే కామారెడ్డి-సిరిసిల్ల రోడ్డు వరకు రావాలి. బస్ షెల్టర్ లేకపోవడం వల్ల రోడ్డుపై ఎండలోనే నిలబడుతున్నాం. గంటల తరబడి నిలబడేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఓపిక లేక దుకాణాల ముందు కూర్చుంటున్నాం. అధికారులు పట్టించుకుని బస్ షెల్టర్‌ను నిర్మించాలి.

అధికారులు బస్ షెల్టర్లను నిర్మించాలి

దాసరి పూర్ణిమ, రాచర్లగొల్లపల్లి



మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ రెండు గ్రామాలు రోడ్డుకు ఇరువైపులా ఉంటాయి. ఆ రెండు గ్రామాల ప్రజలు వివిధ పనుల కోసం ఇతర గ్రామాలకు వెళ్లాంటే బస్సు కోసం రహదారిపై నిలబడాల్సి వస్తోంది. బస్ షెల్టర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలి.

ప్రయాణికుల ఇబ్బందులపై పంచాయతీ అధికారుల దృష్టికి..

ప్రకాశ్‌రావు, ఆర్టీసీ డీఎం, సిరిసిల్ల

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ గ్రామాల్లో బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు రహదారిపై నిలబడుతున్నారని మా దృష్టికి వచ్చింది. బస్ షెల్టర్లు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళతాం. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

ఫోన్ చేస్తే సమస్యల పరిష్కారానికి కృషి

● చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రజలు ఫోన్‌చేస్తేచాలు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం తెలిపారు. గురువారం మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందన్నారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని ఏడాదిలో చేశామన్నారు. వచ్చే నాలుగేళ్లలో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజలసంక్షేమం కోసం నిరంతరం ముందుకు సాగుతామన్నారు. 30మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్‌లను ఎమ్మెల్యే అందించారు. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గుండ బాబు ఆవును గత జనవరిలో పెద్దపులి దాడి చేసి చంపగా ప్రభుత్వం నుంచి వచ్చిన 35 వేల రూపాయల చెక్‌ను ఎమ్మెల్యే బాధితునికి అందించారు. కార్యక్రమంలో డీఎస్‌వో జితేందర్‌రెడ్డి, డీఎం సివిల్ సప్లయిస్ జితేందర్, రేంజర్ మొయినొద్దీన్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో స్వరూప, డిప్యూటీరేంజర్ ముషీర్ అహ్మద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణగౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, ముత్యం శంకర్‌గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, రాజేందర్, అజయ్‌గౌడ్, స్వామి, మల్లేశం, రవి, తదితరులు పాల్గొన్నారు.



సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

రాజన్న ఆలయానికి చేరుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు స్వాగతం పలుకుతున్న ఈవో వినోద్‌రెడ్డి తదితరులు

వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌తోపాటు సభ్యులు గురువారం చేరుకున్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేనికుంట్ల ప్రవీణ్‌లకు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆర్డీవో, రాజేశ్వర్, ఏఈవో అశోక్‌లు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం రాజన్నను దర్శించుకోనున్నట్లు తెలిపారు.

పీహెచ్‌సీల తనిఖీ

తంగళ్లపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి, నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, మందుల నిల్వలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి సమయపాలన పాటించి విధులు నిర్వర్తించాలని సూచించారు. విధులు సక్రమంగా నిర్వర్తించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, వైద్యాధికారులు డాక్టర్ చంద్రిక రెడ్డి, డాక్టర్ ఆఫీజ , వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

బీసీలకు చట్ట సభల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేయాలి

వీర్నపల్లి, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు చట్ట సభల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు అన్నారు. వీర్నపల్లి మండలంలో వీర్నపల్లి మండల అధ్యక్షులు పర్శాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ బీసీలకు చట్ట సభల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య సలహాదారులు దేశారాజు సత్తయ్య, అర్బన్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్‌గౌడ్, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, వనపల్లి గొల్ల రాములు, గర్జనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షుడు ఎలగందుల చిరంజీవి, అడవి పదిర గ్రామ శాఖ అధ్యక్షులు బాజిగారి రాజు, మెరుగు మహేష్, వీర్నపల్లి మండల కోశాధికారి దేశరాజ్, తిరుపతి, కార్యదర్శి మహేందర్ గౌడ్, కళాకారుల మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం, తౌటు మహేష్, దేశరాజు నరేందర్, పిట్ల కాజు బాబు, మండల ఉపాధ్యక్షులు సిర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సకాలంలో యువ వికాసం రుణాల పంపిణీ

● కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల కలెక్టరేట్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసంపై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కింద మంజూరు చేసే యూనిట్‌లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్ధేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్‌లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్‌లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన, తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, యూబీఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణారెడ్డి, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, వివిధ బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లాలోని పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్ వివిధ స్థాయిల్లో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలోని 13 మండలాల్లో మొత్తం 331 ధరణి దరఖాస్తుల తహసీల్దార్ వద్ద, 61, ఆర్డిఓ వద్ద, 16 అదనపు కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్నాయని అన్నారు. జిల్లాలో మొత్తం పెండింగ్ ఉన్న 408 ధరణి దరఖాస్తులను వారం రోజుల లోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు ఉన్నారు.

స్పందన అంతంత మాత్రమే..

(5వ పేజీ తరువాయి)

శాఖలకు చెందిన అధికారులతో ప్రత్యేక బృందాలను దరఖాస్తుల పరిశీలనకు ఏర్పాటుచేసింది. వాటిని పరిశీలించి దరఖాస్తుదారులకు సమాచారం అందించారు. 25శాతం రాయితీని ప్రకటించినా అనుకున్న మేరకు వేగం పెరగలేదు. తాజాగా ప్రభుత్వం ఏప్రిల్ 30లోపు దరఖాస్తుచేస్తే 25 శాతం రాయితీపై గడువు పొడిగించింది. లే అవుట్‌లలో కేవలం పది శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయ్యి ఉండి, మిగిలినవి రిజిస్ట్రేషన్ కాకపోతే 90 శాతం ప్లాట్లు క్రమబద్ధీకరణకు అనుమతిస్తున్నారు. చాలా మంది రియల్టర్లు అనుమతిలేని లేఅవుట్ ప్లాట్లు కొన్నవారు రూ.10వేల చొప్పున ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఆ తరువాత రూ.1000 చొప్పున చెల్లించారు. ప్రస్తుతం రాయితీతోనైనా ఎల్‌ఆర్‌ఎస్ ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నా ఆశించిన వేగం మాత్రం కనిపించడం లేదు.

● **జిల్లాలో 42,942 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు..**

జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణకు వచ్చిన 42,942 దరఖాస్తుల్లో 37,071 దరఖాస్తుల పరి శీలన పూర్తి చేశారు. వచ్చిన దరఖాస్తుల్లో సిరిసిల్ల మున్సిపాలిటీలో 10,493 దరఖాస్తులు, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో 16,336 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు ఉండగా 16,113 దరఖాస్తులు వచ్చాయి. గ్రామ పంచాయతీల్లో వచ్చిన దరఖాస్తుల్లో బోయినపల్లి మండలంలో 20 గ్రామపంచాయతీల్లో 645 దరఖాస్తులు, చందుర్తిలో 15 గ్రామపంచాయతీల్లో 213దరఖాస్తులు, ఇల్లంతకుంటలో 24గ్రామపంచాయతీల్లో 1,054 దరఖాస్తులు, గంభీరావుపేటలో 17 గ్రామపంచాయతీల్లో 861 దరఖాస్తులు, కోనరావుపేటలో 15 గ్రామపంచాయతీల్లో 277 దరఖాస్తులు, వేములవాడ అర్బన్ మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీల్లో 3,702 దరఖాస్తులు, ముస్తాబాద్ మండలంలో 1,074 దరఖాస్తులు, ఎల్లారెడ్డిపేట మండలంలో 16గ్రామపంచాయతీల్లో 3,949దరఖాస్తులు, తంగళ్లపల్లిలో 26గ్రామపంచాయతీల్లో 3,784 దరఖాస్తులు, వేములవాడ రూరల్ మండలంలో 15 గ్రామపంచాయతీల్లో 214 దరఖాస్తులు, రుద్రంగిలో రెండు గ్రామపంచాయతీల్లో 304దరఖాస్తులు, వీర్నపల్లిలో మూడు గ్రామపంచాయతీల్లో 71 దరఖాస్తులు వచ్చాయి.

ఒక్కో ప్లాట్‌కు గత మార్కెట్ ధరలకు అనుగుణంగా కనీసం రూ.20 నుంచి రూ.50వేల వరకు ఆదాయం లభిస్తుంది. దీనిప్రకారం కనీసం రూ.40 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నాయకులు విమర్శలు చేయడం సరికాదని టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవంకు సిరిసిల్లకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అవగాహన లేని బీజేపీ నాయకులు కొందరు ఇష్టారీతిగ మాట్లాడరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 15 నెలలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ బడుగు బలహీన వర్గాలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఉంటే ప్రతిపక్షాలైన బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల నాయకులు అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. అధికారికంగా జరిగిన కార్యక్రమాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడలేదని సిరిసిల్లలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పక్షాణ మాట్లాడారని అన్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సన్న బియ్యం 63 శాతం ఇస్తుందని మిగితాది రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అవగాహన లేకుండా బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. దేశంలో ఒక్క తెలంగాణలోనే సన్న బియ్యం ఇస్తుందని బీజేపీ రాష్ట్ర పాలిత ప్రాంతాలలో ఎక్కడ సన్న బియ్యం ఇస్తున్నారో చెప్పాలని సవాలు చేసారు. జాతీయ ఆహార భద్రత చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వాలకు వాటాలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిందేనన్నారు. ఎంపీగా ఉన్న సమయంలో పొన్నం ప్రభాకర్ కేంద్రీయ విద్యాలయం, బీడీ కార్మికుల కోసం ఆసుపత్రి తీసుకొచ్చాడన్నారు. రైలు తీసుకొచ్చాడని ఆరు సంవత్సరాలు బీజేపీ ఎంపీ సిరిసిల్లకు ఏం తీసుకొచ్చాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ వెల్ముల స్వరూపతిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిల జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశం, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ నీలి రవీందర్, మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు రెడ్డిమల్ల భాను, పోగుల దేవరాజు, చుక్క శేఖర్, చిన్నం శ్రీనివాస్, పైసా అంజనేయులు, సతీష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ రాజిరెడ్డి గురువారం తెలిపారు. మొత్తం 284 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 198 మంది విద్యార్థుల జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారని పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థిని లాస్య ప్రథమ స్థానం, సృజన్‌కుమార్ మూడో స్థానం, సాయిహర్షిత్ నాలుగో స్థానం, మనస్విని ఐదో స్థానంలో నిలిచారని తెలిపారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం సతీష్‌రెడ్డి, కో- ఆర్డినేటర్ రాంబాబులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, పూర్ణచందర్, భవాని, దివ్య, పూర్ణిమ, శేఖర్, బాపురెడ్డి, ప్రశాంత్, కల్పలత, రాజు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు మంద పెద్దబాల్‌రెడ్డి, తూముకుంట రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జంగమరెడ్డిపల్లె గ్రామంలో గురువారం రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరవేని తిరుపతి, పసునూటి రవి, తూముకుంట రఘుపతిరెడ్డి, మల్లారెడ్డి, రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకన్న, గణేష్, రాజయ్య, రాజు, మల్లేష్, అనీల్, వెంకటయ్య, రామస్వామి, మోహన్‌రెడ్డి, సత్తిరెడ్డి, బాలకృష్ణ, రాంరెడ్డి, కనుకయ్య, నారాయణ పాల్గొన్నారు.

ఎమ్మార్సీకి శుద్ధినీటి పరికరం అందజేత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల విద్యా వనరుల కేంద్రానికి మండలంలోని రాచర్లబొప్పాపూర్ జ్ఞానదీప్ హైస్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ గురువారం శుద్ధ నీటి పరికరం అందజేశారు. వేసవి నేపథ్యంలో ఎమ్మార్సీకి వచ్చే వారి దాహం తీర్చేందుకు పరికరం అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని ఎంఈవో కృష్ణహరి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, కృష్ణహరి పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను వివరించేందుకు చేపట్టిన పాదయాత్రను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను ఆవిష్కరించడంతో పాటు అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్రను చేపట్టి పథకాలను వివరించాలని అన్నారు. రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, బాలయ్య, బుచ్చాగౌడ్, మల్లారెడ్డి, రవి, లక్ష్మణ్, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన యువకుడికి సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): అగ్నివీర్‌కు ఎంపికైన ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, రాచర్లతిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువకుడు పల్లె దినేష్‌ను ఉపాధ్యాయులు గురువారం సన్మానించారు. అగ్నివీర్‌కు ఎంపికవడం హర్షనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడిని సన్మానించిన బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన మాజీ సైనికుడు పంతం రవిని బీజేపీ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, లక్ష్మారెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, స్వామి, నరేశ్, గణేశ్, రాజు, కిరణ్‌నాయక్, కుమార్, దేవయ్య, శ్రీశైలం, సాగర్, మధు, కృష్ణహరి తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముట్టడి నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట పోలీసులు గురువారం అప్రమత్తమయ్యారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఏబీవీపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. భూములు వేలం వేయడం సరికాదని నిరసిస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని ఖండిస్తున్నామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని కోరారు.

కోనరావుపేట : కోనరావుపేట పోలీసులు ఏబీవీపీ నాయకులను ముందస్తుగా గురువారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. కోనరావుపేట మండలంలోని ఏబీవీపీ, నాయకులు పూజ్యం కార్తీక్, ఇట్టిరెడ్డి గణేష్, పాక చరణ్‌లను కోనరావుపేట పోలీసులు అరెస్టు చేశారు. సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముట్టడిలో భాగంగా వెళ్లనున్న ఏబీవీపీ నాయకులను అరెస్టు చేశారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి,ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలంలోని తిమ్మాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తగా 33కేవీ ఫీడర్ పని ఉన్నందున తిమ్మాపూర్, రామన్నపేట్, ఆశిరెడ్డిపల్లె గ్రామాల్లో ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలిపారు.

బీసీ హాస్టల్‌లో వైద్య శిబిరం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి బీసీ హాస్టల్‌లో వైద్యాధికారి సరియా అంజుమ్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 30 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రికెట్ కిట్ అందజేత

కోనరావుపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన పిల్లి నిఖిల్ గౌడ్ నిజామాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్ఎం షాబుద్దీన్, పీఈటి సుంకటి అజయ్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న సన్న బియ్యం పంపిణీ

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో సన్నం బియ్యాన్ని బీజేపీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్‌షాపుల ద్వారా పంపిణీ జరుగుతున్న బియ్యంలో కేంద్రప్రభుత్వ వాటానే ఎక్కువ అన్నారు. కార్యక్రమంలో నాయకులు దండవేని రజనీకాంత్, పయ్యావుల బాలయ్య ఉన్నారు.

● రుద్రంగి : నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో సన్నం బియ్యం పంపిణీ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, కోమిరె శంకర్, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్, తర్రె లింగం, స్వర్గం పరాం ధామ్, ఎర్రం రాజలింగం, సూర యాదయ్య, దయ్యాల శ్రీనివాస్, పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్ పాల్గొన్నారు.

● వేములవాడ రూరల్: హన్మాజిపేట గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్‌నాయకులు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు చిలుక ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాక స్రవంతిహరినందన్‌రెడ్డి, కొమ్ము మహేందర్, మత్రిపల్లి మల్లేశం, పసుల లక్ష్మీ, విక్కుర్తి ఎల్లయ్య, చిలుక లావణ్య, కాతం శారద, ఆరెల్లి భూమయ్య, బాబు, మల్లిఖార్జున్, పున్నం శంకరయ్య పాల్గొన్నారు.

● గంభీరావుపేట: మండలంలోని గోరంటాల గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ చేపట్టారు. అంతకు ముందు గ్రామంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభంతో పాటు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అంజాగౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

● చందుర్తి: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం అన్నారు. చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అంచ రాంరెడ్డి, నాయకులు కట్కూరి చంద్రయ్య, బొజ్జ దేవయ్య, అంచ చిన్న రాంరెడ్డి, బొజ్జ రాములు, నందెల్ల భూమరాజు, నందిల్ల నాగరాజు, కోళ్ల రాజు, గంగారాం, గణేష్ పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట : ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యం పేదలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుజాత అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్, రాచర్లగొల్లపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆమె సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ పేదలకు దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సాహెబ్, పద్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, శ్రీనివాస్, సత్యం, సాయిప్రేమ్, కిష్టారెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

● కోనరావుపేట: అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయలు ఎల్లయ్య అన్నారు. కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కోనరావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు బాదినేని బాలరాజు, ఆవురం సురేష్, వెలిచాల శ్రీనివాస్, బాదినేని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి మండలంలో సన్న బియ్యం పంపిణీ



రాచర్లబొప్పాపూర్‌లో బియ్యం పంపిణీ

'విద్యార్థులను తప్పుదోవపట్టిస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీ'

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు హెచ్‌సీయూ విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ రవితేజగౌడ్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూములపై వివాదం సృష్టిస్తూ పెనంపై రొట్టెలను బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు కాల్చుకుంటున్నాయని ఆరోపించారు. పర్యావరణ గురించి కేటీఆర్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. హైదరాబాద్ మహానగరానికి మంచి నీటిని అందించే జంట జలాశయాలను కాపాడే జీవో నంబర్ 111 ఎత్తివేసి ఎకరానికి 100కోట్లు రూపాయల చొప్పున వేలం వేసిన సర్కార్ మీది కాదా...? అని ప్రశ్నించారు. సిరిసిల్లలో గుట్టలు తవ్వుతూ మట్టి మాఫియా విధ్వంసానికి అండగా నిలిచింది ఎవరన్నారు. పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌లో పర్యావరణానికి నష్టం కలిగించింది ఎవరన్నారు. హెచ్‌సీయూకు సంబంధం లేని భూమిని ప్రజావసరాల కోసం వినియోగిస్తే రాజకీయం చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్, స్పోక్స్ పర్సన్ భగవాన్, రాజేష్ జాయింట్ కన్వీనర్ తిరుపతి, సుహాసిని, జ్యోతి, రాకేష్, కమలాకర్, విశాల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి మృతి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్‌లోని బీఆర్‌ఎస్ నాయకుడు గడ్డి నర్సయ్య (58) అనారోగ్యంతో మృతి చెందారని స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. గ్రామంలోని నర్సయ్య చిత్రకారుడిగా కొనసాగుతూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొనసాగాడు. రెండు రోజుల కిందట అనారోగ్యానికి గురైన నర్సయ్య మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లతిమ్మాపూర్‌లో రూ. 5 లక్షల ఈజీఎస్ నిధులతో తలపెట్టిన సీసీ రహదారి నిర్మాణానికి బీజేపీ నాయకులు గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రాజేశం, లక్ష్మారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, గణేశ్, కృష్ణహరి, నరేశ్, కిరణ్‌నాయక్, సతీష్, అబ్దుల్, వేణు, యాదగిరి, ప్రకాశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

శ్రీరామాంజనేయ స్వాముల శోభాయాత్ర

కోనరావుపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : శ్రీ రామాంజనేయ దీక్షపరులు శ్రీరామాంజనేయస్వామివారలను గురువారం శోభాయాత్ర నిర్వహించారు. కోనరావుపేట మండలం శ్రీ సీతారాముల ఆలయంలో శ్రీరామాంజనేయ దీక్షాపరులు స్వామి వారిని పల్లకిపై ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి


ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు రాచర్లగొల్లపల్లి, తదితర గ్రామాల్లో గొల్ల, కుర్మ యాదవ సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సయ్య, రాంరెడ్డి, రవీందర్, రాజేందర్, బుచ్చాగౌడ్, మల్లారెడ్డి, శ్రీనివాస్, బాబు, బాల్‌రెడ్డి, రాజునాయక్, దేవయ్య, సత్తయ్య, లక్ష్మణ్, తిరుపతి, మల్లేశ్, అంజయ్య, మల్లేశ్, నరేశ్, జబ్బర్, దేవరెడ్డి, భూమయ్య, లింగం, తదితరులు పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట: మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, మ్యాకల మల్లేశం, చెలిమిల్ల కనుకయ్య, బైరి బాలయ్య, పరాద మల్లేశం, మ్యాకల ఐలయ్య, ఏగుర్ల శ్యాం, దత్తు, బైరి మల్లేశం, చుక్క కనుకయ్య, పెద్ది హరీష్, తొత్తిల్ల అయిలయ్య, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


● సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి నిర్వహించారు. బీఆర్‌ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఉపాధ్యక్షుడు ఎండీ సత్తార్, ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, నాయకులు గజభీంకార్ రాజన్న, లింగంపల్లి సత్యనారాయణ, బండి దేవదాస్, దార్ల సందీప్, పాతూరి రాజిరెడ్డి, కుంభాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

● ముస్తాబాద్ (గంభీరావుపేట) : ముస్తాబాద్‌లో మండల యాదవ, కుర్మ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల భాస్కర్ యాదవ్, కుర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుగు కనకయ్య, మండల యాదవ, కుర్మ సంఘం అధ్యక్షుడు రాగం నాగరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్, దొడ్డి కొమురయ్య సన్నాహక కమిటీ చైర్మెన్ జగ్గని మల్లేశం, జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, కాంగ్రెస్ నాయకులు చక్రధర్‌రెడ్డి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, తహసీల్దార్ సురేష్, ఎస్ఐ గనేష్, ఎంపీడీవో బీరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు, బీజేపీ మండల అధ్యక్షుడు అంజాగౌడ్, కుర్మ సంఘం యూత్ మండల అధ్యక్షుడు కోడె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు శీల ప్రశాంత్, నాయకులు యాదగిరి, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

● తంగళ్లపల్లి : దొడ్డి కొమురయ్య నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేశారని మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్ అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గొర్ల కాపరి అయిన దొడ్డి కొమరయ్య నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి తొలి అమరవీరుడుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పెద్ద కుర్మ బొప్పెన దేవయ్య, దొండడి రమేష్, ఇగుర్ల కనకరాజు, ఎగుర్ల ప్రశాంత్, బొప్పెన బీరయ్య, ఒగ్గు ప్రసాద్, బోడుపట్ల రమేష్, ఎగుర్ల నాగరాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లంతకుంటలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిపేటలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

విద్యార్థులపై లాఠీచార్జి హేయమైన చర్య



సిరిసిల్లలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల కోసం ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుధవారం విద్యార్థులపై జరిగిన పోలీస్ లాఠీచార్జిను నిరసిస్తూ గురువారం సిరిసిల్ల పట్టణంలోని నేతన్న విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చుని చేతులను నల్ల రిబ్బన్లతో కట్టుకుని నిరసన తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిలో చెట్లను నరికివేసుకుంటూ అక్కడ యూనివర్సిటీ విద్యార్థులు అడ్డుకునే ప్రయత్నం చేస్తారని కాంగ్రెస్ పార్టీ పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మట్ట శ్రీనివాస్, ముద్దం అనిల్, కాసర్ల వినయ్, దేవరాజు, ముజ్జు, నవీ గణేష్, రాజు, వినయ్, నరేష్, వేణు, మోహన్, పరమేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.